RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

2 ఫిబ్రవరి 2023

గురువారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :332

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మోడీ, కేసీఆర్ కలిసి రాష్ట్రానికి అన్యాయం చేసిన్రు



హైదరాబాద్(శుభ తెలంగాణ): బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం తెలంగా ణకు అన్యా యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించా రు. 45 లక్షల కోట్లతో బ డ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల తీవ్ర వివక్ష చూ పెట్టిం దన్నా రు. ఈ విషయంలో కేంద్రా నికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఈ బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి బీజేపీ, బీఆర్ఎస్ ఇద్దరు దోషులేనని విమర్శించారు. ప్రధాని మోడీ, కేసీఆర్ ఇద్దరు తోడు దొంగలుగా తెలంగాణకు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించకుండా సీఎం కేసీఆర్ మోడీ దగ్గర కాళ్ల భేరానికి వచ్చారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సవరించి.. తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుజరాత్ కు ఎటువంటి ప్రాధాన్యత కల్పించారో తెలంగాణకు కూడా అలాంటి ప్రాధాన్యతే కల్పించాలన్నారు.

## రాష్ట్రానికి మళ్లీ అన్యాయం

భ్రమలు, కోతల కేంద్ర బడ్జెట్..

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేదు..


ఒక్క విభజన హామీనీ నెరవేర్చలేదు



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్ర బడ్జెట్ రైతులు, పేదల కు వ్యతిరేకం గా ఉందని, తెలంగాణకు మరోసారి అన్యాయం చేసిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు ఆరోపించారు. ఇదో భ్రమల బడ్జెట్, కోతల బడ్జెట్ అని, ప్రజలకు

వివరాలు 2లో..

- ఆర్థిక సంక్షోభాన్ని తప్పించే దిశగా పయనం
- మౌలిక సదుపాయాలకు రూ.10 లక్షల కోట్లు
- రైల్వే మౌలిక సదుపాయాలకు 2.4 లక్షల కోట్లు
- పేదలకు ఇళ్ల నిర్మాణానికి రూ.79,950 కోట్లు
- 70 వేల కోట్లతో 20 కోట్ల మందికి తాగునీరు
- కర్ణాటకలో అప్పర్ భద్రకు రూ.5300 కోట్లు
- హైదరాబాద్ సహా 3 ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్లు
- ఇంజనీరింగ్ కాలేజీల్లో వంద 5జీ ల్యాబ్‌లు
- పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా 51 వేల కోట్లు
- ఉపాధి హామీకి భారీగా తగ్గిన కేటాయింపులు
- ఆహార, ఎరువులు, ఇంధన సబ్సిడీల్లోనూ కోత
- బడ్జెట్లో నిరుద్యోగుల ప్రస్తావనే కరువు




## ఊరిస్తున్నా ఓటు..
# మారలేదు రూటు

హైదరాబాద్(శుభ తెలంగాణ): :విదేశాల్లో ఉరుముతున్న ద్రవ్యోల్బణం.. ఆర్థిక సంక్షోభం! ముంచుకొస్తున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు! ఎన్నికలకు పెద్దపీట వేసి ప్రజాకర్షణకు ప్రాధాన్యం ఇస్తే ఆర్థిక వ్యవస్థ కట్టుతప్పుతుంది! దేశంలో సంక్షోభ పరిస్థితులు నెలకొంటాయి! అప్పుడు మొదటికే మోసం వచ్చినా రావచ్చు! అదే.. ఆర్థిక సంక్షోభానికి అడ్డుకట్ట వేస్తే.. 'ఫీల్ గుడ్' ఫ్యాక్టర్‌తో ఎన్నికలకు వెళ్లొచ్చు! 'విపులాచ పృథ్వీ' అన్నట్లు అప్పుడు ఎన్నికలను ఎదుర్కోవడానికి ఎన్నో మార్గాలూ ఉంటాయి! అయినా, ప్రతిపక్షాలను ఇప్పుడు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదనే భావన బీజేపీలో ఉండనే ఉంది! అందుకే, మోదీ సర్కారు రూటు మారలేదు! ఈ ఏడాది, వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నా.. ఓటు బ్యాంకు బడ్జెట్‌కు మొగ్గ చూపలేదు! ఎప్పట్లాగే బడ్జెట్లో ప్రజాకర్షణకు ప్రాధాన్యం ఇవ్వకుండా తమదైన శైలిలోనే 'వృద్ధి బడ్జెట్'ను ప్రవేశపెట్టింది!

వివరాలు 2లో..

## రూ.45 లక్షల కోట్లతో
# కేంద్ర బడ్జెట్

- పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- పురోగామి భారత్ కు ఈ బడ్జెట్ పునాది వంటిదన్న మోదీ
- కొత్తశక్తిని అందించే బడ్జెట్ అని కితాబు

వివరాలు 2లో..



# ఏదో అలా సరిపెట్టేశారు!

## కేంద్ర బడ్జెట్ లో ఏపీ, తెలంగాణలకు కేటాయింపుల వివరాలు

- 7 అంశాలకు ప్రాధాన్యమిస్తూ వార్షిక బడ్జెట్
- దేశంలోని ఎయిమ్స్ ఆసుపత్రులకు రూ.6,835 కోట్లు
- బీబీ నగర్, మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రులకు నిధులు
- విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.683 కోట్లు
- సింగరేణికి రూ.1,650 కోట్లు కేటాయింపు

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): :కేంద్రం పా ర్లమెంటులో 7 అం శాల ప్రాతి పదికగా బడ్జెట్ ప్రవేశ పెట్టింది. వివిధ రంగాలకు కేటా యింపు లతో బడ్జెట్ ప్రకటిం చారు. దేశంలోని ఎయిమ్స్ ఆసుప త్రు లకు రూ.6,835 కోట్లు ప్రక టిం చగా, బీబీ నగర్, మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రు లు కూడా నిధులు అందుకోను న్నాయి. సాలార్ జంగ్ మ్యూజి యం సహా అన్ని మ్యూజి యంలకు రూ.357 కోట్లు కేటాయించారు. మణుగూరు, కోట భారజల కర్మాగారాలకు రూ.1,473 కోట్లు కేటాయించారు. ఈసారి కేంద్ర బడ్జెట్ లో విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.683 కోట్లు కేటాయించారు.




## భారతీయ కుబేరుడిగా మళ్లీ ముకేశ్ అంబానీకే కిరీటం

- ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల జాబితాలో మారిపోయిన స్థానాలు
- నేడు కూడా అదానీ షేర్లకు నష్టాలు
- ఫలితంగా మారిపోయిన నికర సంపద విలువ




హైదరాబాద్(శుభ తెలంగాణ): అదానీ గ్రూపు షేర్లు బుధవారం కూడా బిక్క మొహం వేశాయి. 2-10 శాతం మధ్య గ్రూపు కంపెనీల షేర్లు నష్టాలతో ట్రేడ్ అవుతున్నాయి. అదానీ విల్ మార్ 5 శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 5 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 10 శాతం వరకు నష్టాలతో

వివరాలు 2లో..

## ఇది 'మిత్ర్ కాల్' బడ్జెట్



హైదరాబాద్(శుభ తెలంగాణ): మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ 'మిత్ర్ కాల్' (మిత్రులకు అనుకూలమైన) బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ బడ్జెట్‌లో ఉద్యోగాలు సృష్టించే విజన్ కానీ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే ప్రణాళిక కానీ లేదని విమర్శించారు. భారత్ భవిష్యత్‌ను నిర్మించే రోడ్

వివరాలు 2లో..

## ఆ 45టీఎంసీలు మావే!




హైదరాబాద్(శుభ తెలంగాణ): పోలవరం డైవర్షన్ ద్వారా నా గార్జునసాగర్ ఎగువన వినియోగం చుకో వాల్సిన 45 టీఎంసీల జలాలు తెలంగాణకే చెందుతాయని రాష్ట్ర ప్రభుత్వం పునరు ద్ఘాటించింది. ఈ మేరకు బ్రిజేశ్‌కుమార్

వివరాలు 2లో..

## ఇండియా @ 100



- 'అమృత్‌కాల్'కు ఇదే పునాది.. బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మిస్తాం
- కొత్త బడ్జెట్‌లో 7 ప్రాధాన్యాలు
- భారత్ ధ్రువతార..
- తొమ్మిదేళ్లలో ఎన్నో సాధించాం
- బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్
- సప్తర్షుల మార్గనిర్దేశంలో..!

వివరాలు 2లో..

మోదీ ప్రభుత్వం కొత్త బడ్జెట్‌లో ఏడు ప్రాథమ్యాలను ఎంచుకుంది. ఇవి వచ్చే పాతికేళ్ల అమృత కాలంలో ప్రభుత్వానికి పథనిర్దేశం చేసే సప్తర్షుల్లా వ్యవహరిస్తాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో తెలిపారు. అవి...

హైదరాబాద్(శుభ తెలంగాణ): 'సప్తరుషి' మార్గం... 'అమృతకాలం' లక్ష్యం! 2023-24 కేంద్ర బడ్జెట్ సారాంశమిదే! ఎన్డీయే-2లో చివరి పూర్తిస్థాయి బడ్జెట్‌ను బుధవారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

## అబ్బురపరిచేలా తెలంగాణ ప్రగతి



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ రాష్ట్రం ఎనిమిదేండ్ల అతి స్వల్ప కాలంలోనే అసాధారణ ప్రగతి సాధించిందని ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి తనయుడు,

వివరాలు 2లో..

## తెలంగాణ ఆశలపై నీళ్లు



- కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతలకు నిధులు ఇవ్వరా: కే కేశవరావు
- రైతు వ్యతిరేక బడ్జెట్: ఎంపీ నామా
- మెట్రోరైలుకు నిధులేవి: రంజిత్‌రెడ్డి
- రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు: రవిచంద్ర

హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్ర బడ్జెట్ జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా లేదని, కొన్ని రాష్ట్రాలకు ఓ రకంగా, మరికొన్ని రాష్ట్రాలకు మరోరకంగా ఉన్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు బుధవారం ఓ ప్రకటనలో విమర్శించారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే ఎక్కువ నిధులు ఇచ్చారని, తెలంగాణ పథకాలను కాపీ కొట్టి తెలంగాణకే నిధులు ఇవ్వకపోవడం బాధాకరమని చెప్పారు. దేశంలో అన్ని వర్గాల ప్రజల ఆశలపై ఈ బడ్జెట్ నీళ్లు చల్లిందని పేర్కొన్నారు. రాష్ట్ర గిరిజన వర్సిటీ ఏర్పాటుకు స్పష్టంగా నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. రాష్ట్రాలకు కొత్తగా రూ.50 వేల కోట్ల రుణాలిస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం విడ్డూరంగా ఉన్నదని, ఇది కొత్త పథకం కాదని

వివరాలు 2లో..

# చదువుకు పెద్దపీట

- మన ఊరు-మన బడితో 3 దశల్లో స్కూళ్ల సంస్కరణ
- మన పిల్లలు ప్రపంచంతో పోటీ పడతారు: కేటీఆర్
- తెలంగాణలో తొలి కేజీ టూ పీజీ బడి గంభీరావుపేటలో ప్రారంభం



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో విద్యాప్రమాణాలకు పెద్ద పీట వేస్తున్నా మని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. కేజీ టూ పీజీ వరకు నాణ్యమైన విద్యనందిస్తూ.. పిల్లలు ప్రపంచంతో పోటీ పడే విధంగా తయారు చేస్తామని చెప్పారు. 'మన ఊరు-మన బడి-మన బస్తీ' కార్యక్రమంలో

వివరాలు 2లో..

# భారతీయ కుబేరుడిగా మళ్లీ ముకేశ్ అంబానీకే కిరీటం

- మొదటి పేజి తరువాయి

కొనసాగుతున్నాయి. దీంతో ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల జాబితాలో గౌతమ్ అదానీని రిలయన్స్ సామ్రాజ్యాధినేత ముకేశ్ అంబానీ వెనక్కి నెట్టేశారు. దేశీయ అత్యంత సంపన్నుడిగా ముకేశ్ అంబానీ అవతరించారు. ఇది రియల్ టైమ్ జాబితా ఏ రోజుకారోజు మారిపోతుంటుంది. అదానీ కంపెనీల షేర్లు గత కొన్ని రోజులుగా హిండెన్ బర్గ్ నివేదిక కారణంగా నష్టపోతుండడం తెలిసిందే. నెల క్రితం గౌతమ్ అదానీ ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్నుడిగా ఉన్నారు. హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలు అదానీ షేర్లను పడవేశాయి. ఫలితంగా అదానీ నికర సంపద విలువ తగ్గిపోయింది. దీంతో బిలియనీర్ల జాబితాలో స్థానాలు తారుమారయ్యాయి. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల తాజా జాబితాలో ముకేశ్ అంబానీ 84.5 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలో 9వ స్థానంలో ఉన్నారు. గౌతమ్ అదానీ 84.3 బిలియన్ డాలర్లతో 10వ స్థానంలో ఉన్నారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్, ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, లారీ ఎల్లిసన్, వారెన్ బఫెట్, బిల్ గేట్స్, కార్లోస్ స్లిమ్, లారీ పేజ్ వీరి కంటే ముందు స్థానాల్లో ఉన్నారు.

## ఏదో అలా సరిపెట్టేశారు!

- మొదటి పేజి తరువాయి

ఏపీలో పెట్రోలి యం యూనివర్సిటీకి రూ.168 కోట్లు ఇస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది. అటు, సింగరేణికి కేంద్ర బడ్జెట్ లో రూ.1,650 కోట్లు కేటాయించారు. ఐఐటీ హైదరాబాద్ కు ఈఏపీ కింద రూ.300 కోట్లు కేటాయించారు. తెలుగు రాష్ట్రాల్లో గిరిజన వర్సిటీలకు రూ.37 కోట్లు అందించనున్నారు. ఇక, కేంద్ర పన్నుల్లో తెలంగాణ వాటా రూ.21,470 కోట్లు కాగా, ఆంధ్రప్రదేశ్ వాటా రూ.41,338 కోట్లు అని బడ్జెట్ లో పేర్కొన్నారు.

# రూ.45 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో రూ.45.03 లక్షల కోట్ల వ్యయంతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అమృత కాలంలో వస్తున్న తొలి బడ్జెట్ ఇది... పురోగామి భారత్ కు ఈ బడ్జెట్ పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులతో కూడిన ఆశావహ సమాజం కలలను సాకారం చేసే బడ్జెట్ అని అభివర్ణించారు. అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారత్ కు ఈ బడ్జెట్ కొత్త శక్తిని అందిస్తుందని మోదీ పేర్కొన్నారు. సంప్రదాయరీతిలో తమ చేతులతో శ్రమిస్తూ దేశ అభ్యున్నతికి పాటుపడుతున్న 'విశ్వకర్మ'లు నవభారత సృష్టికర్తలు. అలాంటి 'విశ్వకర్మ'ల కోసం తొలిసారిగా శిక్షణ, మద్దతులతో కూడిన ఓ పథకాన్ని నేటి బడ్జెట్ లో ప్రకటించామని వెల్లడించారు.

# ఇండియా @ 100

- మొదటి పేజి తరువాయి

అమృత్‌కాలంలోని ఈ తొలి బడ్జెట్ పునాదులు వేస్తుంది' అని తెలిపారు. ఆర్థిక మంత్రి నిర్మల, ఆ శాఖ సహాయమంత్రులు, ముఖ్య అధికారులు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఆ తర్వాత పార్లమెంటుకు వచ్చిన నిర్మల.. ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. 87 నిమిషాల్లోనేప్రసంగాన్ని ముగించారు. 2014లో తమ ప్రభుత్వం ఏర్పాటైననాటి నుంచీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని నిర్మల చెప్పారు. "టెక్నాలజీ, విజ్ఞానం ఆధారంగా బలమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించడమే అమృత్‌కాల్ లక్ష్యం. ఇందులో ప్రజల భాగస్వామ్యమూ అవసరం" అని తెలిపారు. "కొవిడ్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అత్యధిక ఆర్థిక వ్యవస్థలు మందగించినా.. భారత్ 7 శాతం వృద్ధి రేటు నమోదు చేస్తోంది. భారత్‌ను ప్రపంచం ఒక ధ్రువతారగా గుర్తించింది" అని తెలిపారు. "భారత్ సాధిస్తున్న విజయాలను ప్రపంచం కీర్తిస్తోంది" అని నిర్మల చెప్పారు. కొవిడ్ సమయంలో ఏ ఒక్కరూ ఆకలితో నిద్రించకుండా చూశామని.. 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించామని తెలిపారు. 'అమృత్‌కాల్'ను చేరుకోవడానికి ఏడు ప్రాధాన్యాలను ఎంచుకున్నట్లు ప్రకటించారు. దీని ద్వారా 'సబ్‌కా వికాస్' సాధ్యమవుతుందని తెలిపారు. "ఆర్థిక లక్ష్యాలు చేరుకోవడానికి 3 అంశాలపై దృష్టి సారించాం. ప్రజలకు, ముఖ్యంగా యువత ఆకాంక్షలు నెరవేరేలా మెరుగైన అవకాశాలు కల్పించడం. ఉపాధి కల్పన, వృద్ధికి ఊతమివ్వడం. సూక్ష్మ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం" అని వివరించారు. 'ఇండియా 100' (వందేళ్ల స్వాతంత్ర్యం) ప్రయాణంలో మహిళల ఆర్థిక సాధికారత, ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్, పర్యాటకం, హరిత వికాసం కీలకమని నిర్మల తెలిపారు. తొమ్మిదేళ్లలో ఎంతో సాధించామంటూ అనేక అంశాలను వివరించారు.

**సమ్మిళిత వృద్ధి..**

సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ అనే ప్రభుత్వ సిద్ధాంతానికి అనుగుణంగా రైతులు, మహిళలు, యువత, ఓబీసీలు, ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, అణగారిన వర్గాల సమగ్రాభివృద్ధికి బాటలు. జమ్మూకశ్మీరు, లద్దాఖ్, ఈశాన్య భారతాలపై నిరంతర దృష్టి. వ్యవసాయ రంగంలో డిజిటల్ మౌలిక వసతుల కల్పన. ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు గ్రామీణ ప్రాంతాల్లో అగ్రి-స్టార్టప్‌లు ఏర్పాటు చేసేందుకు అగ్రికల్చర్ యాక్సిలరేటర్ ఫండ్ ఏర్పాటు. 2014 నుంచి ఏర్పాటు చేసిన 157 వైద్యకళాశాలలు ఉన్న చోటే 157నర్సింగ్ కాలేజీల ఏర్పాటు. ఐసీఎంఆర్ ల్యాబుల్లో కలిసికట్టుగా పరిశోధనలకు ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల సిబ్బందికి, ప్రైవేటు రంగంలోని పరిశోధక బృందాలకు అవకాశం. ఔషధ రంగంలో పరిశోధనలు, ఆవిష్కరణల ప్రోత్సాహానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా కొత్త కార్యక్రమం.

**మారుమూలలకూ అభివృద్ధి..**

దేశంలోని మారుమూల ప్రాంతాలకూ అభివృద్ధిని చేరవేసే దిశగా చేపట్టిన ఆశావహ జిల్లాల కార్యక్రమం విజయవంతమైంది. ఇప్పుడు ఆరోగ్యం, పోషకాహారం, విద్య, సేద్యం, నీటిపారుదల, నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల సేవలు అందరికీ అందుబాటులోకి తేవడానికి ఆశావహ సమితుల కార్యక్రమానికి శ్రీకారం.

**మౌలిక వసతులు-పెట్టుబడులు**

పెట్టుబడులు పెరిగితే ఉపాధి అవకాశాలూ పెరుగుతాయి. వరుసగా మూడో ఏడాదీ మూలధన పెట్టుబడులు భారీగా పెంపు. 2023-24లో రూ.10 లక్షల కోట్ల కేటాయింపు. నిరుటి కంటే ఇది 33% అధికం. మూల ధన ఆస్తులు పెంచుకునేందుకు రాష్ట్రాలకు రూ.13.7 లక్షల కోట్ల గ్రాంట్స్ ఇన్ ఎయిడ్.

## తెలంగాణ ఆశలపై నీళ్లు

- మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. కర్ణాటక అప్పర్ భద్రాకు రూ.5,300 కోట్లు కేటాయించి, కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతలకు నిధులు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు.

విభజన హామీల్లోనూ తీవ్ర వివక్ష: నామా

రైతు వ్యతిరేక బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు మండిపడ్డారు. కర్ణాటకలో కరువు ఉన్నదని రూ. 5,300 కోట్లు కేటాయించారని, కర్ణాటక తప్ప మరెక్కడా కరువు లేదా? కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదాతోపాటు నిధుల కేటాయింపు, విభజన హామీల్లోనూ తీవ్ర వివక్షత చూపించారని విమర్శించారు. రైల్వే ప్రాజెక్టుల్లోనూ అన్యాయం చేశారని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసేలేదని, నిధుల కేటాయింపులో తెలంగాణను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తాము కోరిన ఏ ఒక్క దాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదని మండిపడ్డారు.

# ఊరిస్తున్నా ఓటు.. మారలేదు రూటు

- మొదటి పేజి తరువాయి

కేంద్ర బడ్జెట్‌లో మెరుపుల్లేవు! మరకల్లేవు! వరాల్లేవు! వర్గాల వారీగా తాయిలాల్లేవు! బాదుడు లేదు! బటన్లు నొక్కడం లేదు! కానీ, మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారు! దేశవ్యాప్తంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల కింద పెద్ద ఎత్తున ఖర్చు చేసి నిర్మాణ కార్యకలాపాలను ఉద్ధృతం చేయాలని సంకల్పించారు! అందుకే, మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.10 లక్షల కోట్లు కేటాయించారు! ఇందులో రూ.75 వేల కోట్లను రేవులు, బొగ్గు, ఉక్కు, ఎరువులు, ఆహార ధాన్యాల రంగాల్లో రవాణా మౌలిక సదుపాయాలకు కేటాయించారు. పీఎం ఆవాస్ యోజన కింద పేదలకు ఇళ్ల నిర్మాణానికి నిధులను రూ.48 వేల కోట్ల నుంచి ఏకంగా రూ.79,950 కోట్లకు పెంచేశారు! ఏడాదిలో దాదాపు 3 కోట్ల మందికి ఇళ్ల నిర్మాణమే ఈ పథకం లక్ష్యం! అంతేనా.. దేశవ్యాప్తంగా 20 కోట్ల మందికి ఇంటింటికీ తాగునీరు అందించేందుకు రూ.70 వేల కోట్లను కేటాయించారు! గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే.. ఈ ఏడాది రూ.10 వేల కోట్లను అదనంగా ఇచ్చారు! అదనంగా 50 విమానాశ్రయాలు, హెలిపోర్టులను నిర్మిస్తారు! దేశవ్యాప్తంగా 20 కోట్ల మరుగు దొడ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు! వైద్య కళాశాలలకు అనుబంధంగా 157 నర్సింగ్ కాలేజీలను నిర్మిస్తారు! అంతేనా.. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రైల్వే శాఖకే ఈ ఏడాది బడ్జెట్లో రూ.2.40 లక్షల కోట్లను కేటాయించారు! ఫలితంగా, రైల్వేలో మౌలిక సదుపాయాలు భారీగా పెరగనున్నాయి. నిర్మాణ కార్యకలాపాలు జోరందుకుంటే.. ఎక్కడికక్కడ డబ్బు చలామణీ పెరుగుతుంది. ఆర్థిక కార్యక్రమాలు ఊపందుకుంటాయి! ప్రపంచంలోని అగ్ర ఆర్థిక వ్యవస్థల్లో భారత్ మాత్రమే బాగుందని ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. అందుకే, ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికే బడ్జెట్లో ప్రాధాన్యం ఇచ్చారు. అయితే, కేంద్ర బడ్జెట్లో ఆర్థిక సంక్షోభ నివారణకే పెద్దపీట వేశారని, ఎన్నికల కోణంలో ఆలోచించలేదని భావిస్తే తప్పులో కాలేసినట్లే! కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్కడి అప్పర్ భద్ర ప్రాజెక్టుకు రూ.5300 కోట్లు ప్రతిపాదించారు. ఇక, ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న ఈశాన్య, మధ్య భారత్ రాష్ట్రాల్లో గిరిజనుల సంఖ్య ఎక్కువే. అందుకే, బడ్జెట్లో వారికి పెద్దపీట వేశారు. గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ఏకంగా రూ.15 వేల కోట్లు కేటాయించారు. ఇక, ఈ బడ్జెట్లో మరో ముఖ్యాంశం రాబోయే రోజులను దృష్టిలో పెట్టుకుని డిజిటల్‌కు పెద్దపీట వేయడం! ఇప్పటి వరకూ 'మేకిన్ ఇండియా' అన్న కేంద్ర ప్రభుత్వం తాజా స్మార్ట్ యుగంలో 'మేకిన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇండియా' అనే కొత్త నినాదాన్ని ఎత్తుకుంది. అత్యుత్తమ విద్యా సంస్థల్లో కృత్రిమ మేధ (ఏఐ)లో మూడు ఎక్సలెన్స్ సెంటర్లను నెలకొల్పనుంది. రాబోయేదంతా 5జీ యుగమే. అందుకే, 5జీ ఆధారిత యాప్స్ అభివృద్ధికి బ్యాంకులు, వ్యాపార-వాణిజ్య సంస్థల సమన్వయంతో ఇంజనీరింగ్ కాలేజీల్లో వంద ల్యాబ్‌లను ఏర్పాటు చేయనుంది. వ్యాపార సంస్థల ఏర్పాటు, అనుమతులకు పాన్ నంబరును కీలకం చేసింది. నిర్మాణ కార్యకలాపాలు జరగాలంటే డబ్బులు కావాలి కదా! అందుకే, పెద్దఎత్తున డిపాజిట్లు రావడానికి పెద్దపీట వేసింది. సీనియర్ సిటిజన్లు పోస్టాఫీసుల్లో డిపాజిట్ చేసుకునే పరిమితిని రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచింది. మహిళలు రూ.2 లక్షల వరకూ పొదుపు చేసుకునేందుకు ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. అలాగే, పోస్టాఫీసుల్లో నెలవారీ ఆదాయ పథకంలో భాగంగా డిపాజిట్ చేసుకునే గరిష్ఠ మొత్తాన్ని రూ.4.5 లక్షల నుంచి రూ.9 లక్షలకు పెంచారు.

అదే, ఉమ్మడి ఖాతా అయితే ఈ మొత్తాన్ని రూ.9 లక్షల నుంచి రూ.15 లక్షలు చేశారు. అయినా, నిర్మాణ కార్యకలాపాలకు, ఇతర కార్యక్రమాలకూ డబ్బులు సరిపోవు కదా! అందుకే, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.15.4 లక్షల కోట్లు అప్పులు చేయనుంది. మొత్తం బడ్జెట్లో ఇది మూడోవంతు కావడం గమనార్హం! ఇక, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం ద్వారా రూ.51 వేల కోట్లను సమీకరిస్తామని పేర్కొంది. నిజానికి, ఏటా బడ్జెట్లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా పెద్దఎత్తున సమీకరిస్తామని చెబుతున్నారు. కానీ, లక్ష్యాన్ని మాత్రం ఎప్పుడూ చేరుకోవడం లేదు. గత ఏడాది అయితే పెట్టుబడుల ఉపసంహరణకు తక్కువ మొత్తమే కేటాయించారు. ఈసారి మరింత తగ్గించారు. ఈ నేపథ్యంలోనే, బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా పరుగులు తీసింది. ఇటీవలి నష్టాలు కవరవుతాయని భావించే లోగానే.. అదానీ దెబ్బకు మరోసారి నేలచూపులు చూసింది.

**ఉపాధి ఉసూరు.. సబ్సిడీల్లో కోత**

యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంపై ఎన్డీయే సర్కారు శీతకన్నేసింది. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా కూలీలు ఇబ్బంది పడినప్పుడు ఈ పథకమే ఆదుకుంది. కానీ, ఈ ఏడాది అతి తక్కువ పని దినాలు మాత్రమే ఉపాధి కల్పించారు. గ్రామీణాభివృద్ధికి గత బడ్జెట్లో రూ.2,43,217 కోట్లు కేటాయిస్తే.. ఈసారి రూ.2,38,204 కోట్లకు పరిమితం చేశారు. ఇక, ఆహార, ఇంధన సబ్సిడీల్లో భారీగా కోతలు కోశారు. గత ఏడాది సవరించిన అంచనా ప్రకారం ఆహార సబ్సిడీకి రూ.2,87,194 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు దానికి ఏకంగా రూ.1,97,350 కోట్లకు తగ్గించేశారు. గత ఏడాది సవరించిన అంచనా ప్రకారం ఎరువుల సబ్సిడీకి రూ.2,25,220 కోట్లు కేటాయిస్తే.. ఈసారి దానిని రూ.1,75,100 కోట్లకు పరిమితం చేశారు. ఇక, ఈ బడ్జెట్లో కేంద్రం దృష్టి సారించని మరో ప్రధానమైన అంశం నిరుద్యోగం! ప్రసంగంలో మాటమాత్రంగా ప్రస్తావించినా.. నిరుద్యోగ కట్టడికి బడ్జెట్లో నిర్దిష్ట చర్యల్లేవు. ఎంఎస్ఎంఈల గురించి ప్రస్తావించినా.. పారిశ్రామిక రంగానికి బడ్జెట్లో ప్రత్యేక ప్రకటనల్లేవు.

# చదువుకు పెద్దపీట

- మొదటి పేజి తరువాయి

భాగంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో.. తెలంగాణలోనే తొలి కేజీ టూ పీజీ విద్యాసంస్థల సముదాయాన్ని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రం నుంచి మొదలుకుని ప్రాథమిక, జిల్లా పరిషత్, జూనియర్, డిగ్రీ, పీజీ కాలేజీల భవనాలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, లైబ్రరీలను ప్రారంభించారు. విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలోనే తొలి కేజీ టూ పీజీ విద్యాసంస్థల సముదాయానికి తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ పేరును పెడుతున్నామని, వెంటనే ప్రొసీడింగ్‌లు ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు. కేజీ టూ పీజీ విద్యాలయం గురించి సీఎం కేసీఆర్ 2004లో గంభీరావుపేటకు వచ్చినపుడు హామీ ఇచ్చారని, ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం గర్వకారణమన్నారు. 'మన ఊరు-మన బడి' ద్వారా మూడు దశల్లో పాఠశాలలను సంస్కరిస్తామని చెప్పారు. సిరిసిల్ల జిల్లాలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి శాఖల వారీగా ప్రగతి నివేదికలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు.

**దేశానికే స్ఫూర్తి: సబిత**

ప్రభుత్వ రంగంలో దేశంలో ఎక్కడా లేని విధంగా గంభీరావుపేట కేజీ టూ పీజీ క్యాంపస్ ఏర్పాటు చేసుకున్నామని, ఇది తెలంగాణకే స్ఫూర్తిగా నిలుస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సర్కారు పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. మంత్రి కేటీఆర్ సూచనల మేరకు పాఠశాలల్లో సోలార్ ప్లాంట్లు, డైనింగ్ హాల్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 'మన ఊరు-మన బడి' ద్వారా రూ. రూ.7,300 కోట్లతో 26 వేల పాఠశాలలను మూడు విడతల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. తొలి విడతలో 9 వేల పాఠశాలలను రూ.3,509 కోట్లతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం, శాంతినగర్ పాఠశాలల్లో నూతన భవనాలను మంత్రి పువ్వాడ అజయ్ ప్రారంభించారు. వారం పది రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు శానిటేషన్ కిట్లు ఇచ్చే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోందని వెల్లడించారు.

**విద్య, వైద్యంతోనే సమాజాభివృద్ధి: భట్టి**

పాఠశాలల్లో సరిపడా పోస్టులు భర్తీ చేస్తేనే అనుకున్న లక్ష్యాలు నెరవేరతాయని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలం ఆళ్లపాడు ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని భట్టి ప్రారంభించారు. రంగులు వేసినంత మాత్రాన బడి అభివృద్ధి సాధించిందని చెప్పలేమన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది అంకితభావంతో పనిచేస్తేనే సత్ఫలితాలు వస్తాయన్నారు.

## ఇది 'మిత్ర్ కాల్' బడ్జెట్

- మొదటి పేజి తరువాయి

మ్యాప్ కేంద్రానికి లేదని స్పష్టమైందన్నారు. 'ఈ మిత్ర్ కాల్ బడ్జెట్‌లో ఉద్యోగాలు సృష్టించే విజన్ లేదు. అసమానతలను తొలగించే ఉద్దేశం లేదు' అని రాహుల్ ట్వీట్ చేశారు.

## అబ్బురపరిచేలా తెలంగాణ ప్రగతి

- మొదటి పేజి తరువాయి

జనతా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమిత్ జోగి అన్నారు. బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో ప్రగతిభవన్‌లో ఆయన భేటీ అయ్యారు. ఇరువురు నేతలు తెలంగాణ అభివృద్ధి, దేశంలోని రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. బీఆర్ఎస్ విధివిధానాలపై ఆసక్తి కనబర్చిన అమిత్ జోగి, వివిధ అంశాలను సీఎం కేసీఆర్‌ను అడిగి తెలుసుకొన్నారు. జాతీయ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తుల అవసరం ఎంతో ఉన్నదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ స్థాపనను ఆహ్వానించారు. అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశంలో తెలంగాణను ముందు వరుసలో నిలిపేందుకు ఎంతగానో కృషిచేశారని అభినందించారు. ఈ సందర్భంగా అజిత్‌జోగి ఆత్మకథ పుస్తకాన్ని కేసీఆర్‌కు బహూకరించారు. జనతా కాంగ్రెస్ పార్టీకి ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గురు ఎమ్మెల్యేలున్నారు.

## ఆ 45టీఎంసీలు మావే!

- మొదటి పేజి తరువాయి

ట్రిబ్యునల్‌లో కౌంటర్ అఫిడవిట్‌ను బుధవారం దాఖలు చేసింది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 90 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 246పై స్టే విధించాలని కోరుతూ బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌లో ఏపీ ప్రభుత్వం గత డిసెంబర్‌లో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ట్రిబ్యునల్ కౌంటర్ దాఖలుకు తెలంగాణ ప్రభుత్వానికి నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ట్రిబ్యునల్‌లో తెలంగాణ సర్కారు తాజాగా కౌంటర్ దాఖలు చేసింది. 1974 బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లించినట్టయితే, నాగార్జునసాగర్ ఆయకట్టుకు అందజేస్తున్న నీటిలో 80టీఎంసీలను నిలిపివేయాల్సి ఉంటుందని, ఆ మొత్తం నీటిని కృష్ణా బేసిన్‌లోని రాష్ట్రాలైన నాటి ఉమ్మడి ఏపీకి 45టీఎంసీలు, కర్ణాటకకు 21, మహారాష్ట్రకు 14 టీంఎంసీల చొప్పున నీటివాటాను కేటాయించారని వివరించారు.

ఉమ్మడి ఏపీకి సంబంధించి ఆ నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎగువన మాత్రమే, అదీ ఇన్ బేసిన్ ప్రాజెక్టులకే వినియోగించుకోవాలని ట్రిబ్యునల్ స్పష్టంగా నొక్కిచెప్పింది. దాని ప్రకారం ఆ 45 టీఎంసీలు పూర్తిగా తెలంగాణ రాష్ట్రానికే దక్కుతాయని తెలిపింది. ఇక ట్రిబ్యునల్ కేటాయించిన నీటి వాటాలను కర్ణాటక, మహారాష్ట్రలు ఇప్పటికే వినియోగించుకుంటున్నాయని వివరించింది. గోదావరి డైవర్షన్ నుంచి దక్కిన 21 టీఎంసీల నీటి వాటాలో నుంచి 2.4 టీఎంసీలను అప్పర్‌భద్రకు కర్ణాటక రాష్ట్రం కేటాయించుకున్నదని, అందుకు కేంద్రం అనుమతించడమే కాదు, ఏకంగా ప్రాజెక్టుకే జాతీయ హోదాను ప్రకటించిందని గుర్తుచేసింది. తెలంగాణ తన నీటి వాటా 45 టీఎంసీలతోపాటు, మైనర్ ఇరిగేషన్‌లో మిగులుతున్న మరో 45 టీఎంసీలను మొత్తంగా ప్రాజెక్టుకు కేటాయించుకుందని కౌంటర్‌లో స్పష్టం చేసింది. తెలంగాణ జీవోపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలన్నీ అర్థరహితమని కొట్టిపారేసింది.

# రాష్ట్రానికి మళ్లీ అన్యాయం

- మొదటి పేజి తరువాయి

మేలు చేసేది కాదన్నారు. అందమైన మాటలు తప్ప నిధుల కేటాయింపులంతా డొల్లనేనని విమర్శించారు. ఏడు ప్రా ధాన్య రంగాలన్నారని, ఉన్న రంగాలను గాలికొదిలేశారన్నారు. దేశ రైతులను, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ఈ బడ్జెట్ నిరుత్సాహపరిచిందని విమర్శించారు. ఈ మేరకు హరీశ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తొమ్మిదేళ్లుగా రాష్ట్రం అడుగుతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదన్నారు. గిరిజన వర్సిటీకి ఇచ్చిన నిధులు తూతూమంత్రమేనని, విభజన హామీల్లో ఏ ఒక్కదానినీ నెరవేర్చలేదని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని, నేతన్నలకు జీఎస్టీ రాయితీలు గాని, ప్రత్యేక ప్రోత్సాహకాలు గాని ప్రకటించలేదన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలకు కేంద్రం 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే తెలంగాణకు ఒక్కటీ ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో మెడికల్ కాలేజీలు ఇచ్చిన ప్రాంతాలకే తాజాగా 157 నర్సింగ్ కాలేజీలు ఇచ్చిందని, అప్పట్లో తెలంగాణకు మెడికల్ కాలేజీలు ఇవ్వనందున ఇప్పుడు ఒక్క నర్సింగ్ కాలేజీ కూడా దక్కలేదని ఆందోళన వ్యక్తం చేశారు. విభజన చట్టంలో పొందుపర్చిన విధంగా తెలంగాణకు వెనుకబడిన ప్రాంతాల నిధి కింద మూడేళ్ల నిధులు రూ.1350 కోట్లు రావాల్సి ఉందని, వీటి గురించి ప్రస్తావించలేదని దుయ్యబట్టారు. రైతులకు నిధుల్లో భారీగా కోత పెట్టారని, ఎరువుల సబ్సిడీలు తగ్గించారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ నిధులు, ఆహార సబ్సిడీలను తగ్గించారని పేర్కొన్నారు. ఉద్యోగులకు, సింగరేణి కార్మికులకు ఇచ్చిన పన్ను మినహాయింపులు ఆశాజనకంగా లేవని, సెస్సులు, పన్నుల భారం తగ్గించలేదన్నారు.

కోతలు ఎక్కడెక్కడ అంటే..ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో రూ.89,400 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.60 వేల కోట్లకు కుదించారని, అంటే రూ.29,400కోట్లు (32.9%) తగ్గాయని తెలిపారు. పేదల ఆహార భద్రతకు 2022-23లో రూ.2,87,194 కోట్లు కేటాయించగా, ఇప్పుడు 1,97,350 కోట్లకు తగ్గించారని, రూ.89,844 కోట్లకు (31%) కోత పడిందన్నారు. పీఎంకిసాన్ నిధికి గతఏడాది 68వేల కోట్లు కేటాయించగా ఈసారి రూ.60 వేల కోట్లే కేటాయించిందని, ఈ పథకం కింద గతంలో 11.27 కోట్ల మంది రైతులు లబ్ధి పొందగా, ఇప్పుడు వారి సంఖ్యను 8.99 కోట్లకు తగ్గించడం దారుణమన్నారు. ఎరువుల సబ్సిడీ కోసం 2022-23లో రూ.2,25,220కోట్లు కేటాయించగా ఇప్పుడు రూ.50,120 కోట్లమేర కోత పెట్టి, రూ.1,75,100 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. మైనారిటీల కోసం గతఏడాది రూ.5020 కోట్లు కేటాయిం చగా, ఈసారి రూ.3097 కోట్లకు కుదించారని ఆయన తెలిపారు.

**ఆ షరతు.. మోటార్లు పెట్టాలనే!**

విద్యుత్తు సంస్కరణలు అమలు చేస్తేనే ఎఫ్ఆర్‌బీఎం కింద మరో 0.5% మేర రుణాలు తీసుకోవడానికి అనుమతిస్తామంటూ షరతు విధించారని హరీశ్ తెలిపారు. అంటే బోరుబావుల వద్ద మీటర్లు పెట్టి, రైతులకు బిల్లు వేయాలని చెప్పకనే చెప్పారని విమర్శించారు. ఈ నిబంధనతో రాష్ట్రానికి మరో రూ.6 వేల కోట్లు రాకుండా పోతాయన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు స్థానిక సంస్థలకు నిధులను కేటాయించలేదన్నారు.

## ఘనంగా అభిమాత్ర ఎడ్యుకేషన్ కన్సల్టెంట్స్ ప్రారంభోత్సవం

- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్** : మన్సూరాబాద్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సాయి రామ్ గౌడ్ చింతలకుంట లో నూతనంగా ఏర్పాటు చేసినా అభిమాత్ర ఎడ్యుకేషన్ కన్సల్టెంట్స్ ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథులుగా పాల్గొన హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి. ఈ సందర్బంగా వారు సాయి గౌడ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజులుగా మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకున్నట్లు వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి,బి ఎన్ రెడ్డి డివిజన్ కార్పొరేటర్ లచ్చి రెడ్డి,మల్కాజ్గిరి పార్లిమెంట్ భాజపా జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, భాజపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని ఫారెస్ట్ అధికారులు ఖాళీ చేయమనడం చట్ట వ్యతిరేకం.

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి.మధు




**మహబూబాబాద్** : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దొరవారి తిమ్మాపురం ఆదివాసులను టైగర్ జోన్ పేరుతో ఖాళీ చేయించాలనే ఆలోచన సరైనది కాదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి.మధు ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు.ఈరోజు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 120 సంవత్సరాల నుండి ఇక్కడ ఆదివాసీలు జీవిస్తున్నారని వీరికి అనేక రకాల హక్కులు ఉన్నప్పటికీ ఖాళీ చేయాలని చట్ట వ్యతిరేకమని ఆదివాసీలకు ఉన్నటువంటి చట్టాలను కూడా గ్రామసభ నిర్వహించకుండా దౌర్జన్యంగా ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వ అధికారులు గ్రామంలోకి ప్రవేశించి ఆదివాసీలను భయభ్రాంతులకు కరెంటు కట్ చేయడం లాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడడం పద్ధతి కాదని అలాగే దొరవారి తిమ్మాపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం తక్షణమే ఏర్పాటు చేయాలని కట్ చేసిన కరెంటును వెంటనే ఇవ్వాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని వారు కోరారు.చట్ట వ్యతిరేకంగా ఆదివాసి ప్రజలను ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తే తీవ్ర ప్రతిఘటిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ బండారు.ఐలయ్య, రాష్ట్ర కోశాధికారి నందగిరి.వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జీ.సక్రు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు పుల్లన్న, జిల్లా కోశాధికారి ఆలకుంట్ల.సాయిలు, పార్టీ జిల్లా నాయకులు హెచ్.లింగ్య ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే బాబు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఊడుగుల.లింగన్న సిద్ధబోయిన జీవన్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు మండల సహాయ కార్యదర్శి పడిగ.శ్రీను, ఏఐకేఎంఎస్ గూడూరు మండల సహాయ కార్యదర్శి దొంతోజు.ఉపేంద్ర చారి పాకాల ఎస్ డి ఎల్ సి నాయకులు సాంబరాజు, నెల్లికుదురు హెచ్డిఎఫ్సి కార్యదర్శి యశోద, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## "తెలంగాణ క్రికెట్ లీగ్-2023" లోగో ఆవిష్కరణ




**అబ్దుల్లాపూర్మెట్** : తెలంగాణ కళావేదిక ఆద్వర్యంలో నిర్వహిస్తున్న " తెలంగాణ క్రికెట్ లీగ్-2023" లోగోను తెలంగాణ హెూంమంత్రి మహమ్మద్ మహమూద్ అలీ బుధవారం రోజున ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ జనపతి రాము యాదవ్,తెలంగాణ కళావేదిక డైరెక్టర్ శ్రీరాం నరేష్ ముదిరాజ్, సంజన్ టీవీ సీఈఓ నార్కట్ పల్లి జంగయ్య,నిరుడు సాయి పాల్గొన్నారు.తెలంగాణ కళావేదిక డైరెక్టర్ శ్రీరాం నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, యువతకు ఆటలపై శ్రద్ద పెంచడానికి, ఈ నెల 11 నుండి ఈ క్రికెట్ మ్యాచులు ప్రారంభం అవుతాయని అన్నారు, ఆసక్తి కలిగిన క్రికెట్ టీములు 9000435365 నంబరుకు ఫోన్ చేసి తమ పేరు నమోదు చేసుకోవలన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి కృతజ్ఞతలు తెల్పిన ఉపాధ్యాయ బృందం

**తొర్రూర్ డివిజన్** : తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రము లోని స్థానిక పట్టణము లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ప్రాతి నిధ్యం మేరకు బడ్జెట్ సమావేశాల లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పన్ను మినహాయింపు (ఆదాయం) పరిమితిని పెంచుతున్నట్టు ప్రకటించడం చాల ఆనందకరమైన విషయమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంజిరాల.నాగరాజు,గుడిబోయిన.గోపికృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు.అఖిల భారతీయ శైక్షిక్ మహాసంఘ్ (ఎబిఆర్ఎస్ ఎం) బెంగుళూరు జాతీయ సమావేశాల లో ఈ ప్రతిపాదన ను తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగింది. పన్ను మినహాయింపు పరిమితిని 7,లక్షలకు పెంచుతున్నట్లు,ఈ రోజు ఆర్థిక నివేదిక లో తెలియ జేసిన నిర్మల సీతారామన్ కి,కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేసారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

- క్యాలెండర్లను ఆవిష్కరించిన డైరెక్టర్ పా ఎన్.బలరాం
- నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను సన్మానించిన గిరిజన ఉద్యోగుల సంఘం









**భద్రాద్రి కొత్తగూడెం** :బుధవారం నాడు కొత్తగూడెం లోని సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నందు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం 2023 క్యాలెండర్ లను డైరెక్టర్ పా ఎన్. బలరాం ఆవిష్కరించరు. సంఘం ప్రెసిడెంట్ బానోత్ కర్ణ నాయక్ అధ్యక్షతన డైరెక్టర్ పా ఎన్. బలరాం నాయక్ చేతుల మీదుగా ఈ క్యాలెండర్ల ఆవిష్కరిన జరిగింది. అనంతరం డైరెక్టర్ ఫైనాన్స్ పదవితో పాటు అదనంగా డైరెక్టర్ పా పదవిని స్వీకరించిన సందర్భంగా ఎన్.బలరామ్ ఐఆర్ఎస్ ను గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థ లో నూతనంగా డైరెక్టర్లుగా నియమించబడ్డ ఎన్వికే శ్రీనివాస్ (డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్) మరియు జి.వెంకటేశ్వర్ రెడ్డి (డైరెక్టర్ ఆఫ్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) లను కుడా ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో నూతన డైరెక్టర్ల సహాయ సహకారాలు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమం కొరకు సానుకులంగా ఉండలని కోరగా అందుకు డైరెక్టర్లు స్పందించి... గిరిజన ఉద్యోగుల పట్ల సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఉద్యోగ సమస్యలు ఏమున్నా కూడా త్వరలో పరిష్కరిస్తామని, రోస్టర్ పాయింట్ ప్రకారము ఏర్పడ్డ ఖాలీలను కూడా భర్తీ చేస్తామని వాటి గురించి క్షుణ్ణంగా పరిశీలించి చర్య తీసుకొని, రాజ్యాంగబద్ధంగా చేయాల్సిన పనులను ప్రోత్సహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రటరీ గుగులోత్ కోదండరాం, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తేజవత్ హీర్య, వెంకటస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.శివ, ఆర్గనైజింగ్ సెక్రటరీ భానోత్ హథిరాం, భూక్యా భీముడు, రమేష్, గూగులోత్ మోహన్ రావు, మాలోత్ బాలు, బి నరేష్, రమేష్, జైపాల్,కె. వీరన్న, బోడ శివ, కార్పొరేట్ ఏరియా జనరల్ సెక్రటరీ సునేష్, మందమరి ఏరియా జనరల్ సెక్రెటరీ ఆంగోత్ రవి, అడిషనల్ సెక్రెటరీ నాగేశ్వరరావు, వర్కింగ్ వైస్ వైస్ ప్రెసిడెంట్ భూఖ్య రాములు,ఆర్జి 1 ఏరియా నుండి భూక్యా చందర్, ఆర్జి 3 ఏరియా నుండి మాలోత్ మాణిక్రం, కున్సత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 30 % నిధులు కేటాయించాలి




- SFI తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో RDO ఆఫీసు ముందు ధర్నా, అనంతరం సీనియర్ అసిస్టెంట్ సూరయ్య గారికి వినతి పత్రం అందజేత

**తొర్రూర్ డివిజన్** :ఫిబ్రవరి మూడవ తేదీ నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, అనంతరం సీనియర్ అసిస్టెంట్ సూరయ్య గారికి వినతి పత్రం అందజేసినారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరం కూడా విద్యారంగానికి నిధులు తగ్గిస్తున్నారని అన్నారు. నిధులు తగ్గడం వలనలివిద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు..దానితో పాటు దాదాపు 4000 వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ఉండడం వలన విద్యార్థుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు...తక్షణమే పెండి ంగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని,లెనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్ర మంలో తొర్రూర్ మండల కార్యదర్శి %వీణ% అమీర్ ,మండల నాయకులు మణి కుమా ర్,మహేష్,ప్రవీణ్,నవీన్,మునేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్న భక్తులు

# ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**తొర్రూర్ డివిజన్** : తోరూరు డివిజన్ కేంద్రంలోభీష్మ ఏకాదశి సందర్భంగా బుధవారం శ్రీ మురళీ కృష్ణ మందిరంలో మాతృమండలి అధ్యక్షురాలు మాశెట్టి జమున రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.108 మంది భక్తులతో సామూహికంగా విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయ ణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీష్ముడు అస్త్ర శాస్త్రాలు వదిలి శరములపై పడుకొని ఉండి యుద్ధం చేయకుండా ఉత్తరాయణ పుణ్యకాలం వరకు వేచి ఉండి శ్రీమన్నారాయణ కీర్తిస్తూ చెప్పిన నామాలు విష్ణు సహస్రనామాలని ఈరోజును భీష్మ ఏకాదశిగా జరుపుకుంటారని అన్నారు పారాయణం సభ్యుల సహాయ,సహకారాలతో ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాల వితరణ చేశారు .ఈ కార్యక్రమం లో కే. అన్నపూర్ణమ్మ ,బి వెంకటల క్ష్మి,బి.విమల, నూనె స్వరూప జి.ఉమ పి.మమత విజయలక్ష్మి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా యువత ఉచిత కుట్టు మిషన్ శిక్షణ



- శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపీటీసీ-2 విక్రంరెడ్డి,
- ఏపిఎం వరదయ్య

**తొర్రూర్ డివిజన్** :జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువ మహిళలకు ఇస్తున్నటువంటి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని మహిళా యువత సద్వినియోగం చేసుకోవాలని అమ్మపురం గ్రామ ఎంపీటీసీ 2 విక్రంరెడ్డి, ఏపిఎం వరదయ్య అన్నారు. అమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచితం కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని వారు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన 50 మంది నిరుద్యోగ మహిళ యువత 30 రోజులపాటు నిర్వహించే ఉచిత కుట్టు మిషన్ శిబిరంలో శిక్షణ పొంది ఆర్థికంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలోని మూడు గ్రామైక్య సంఘాలలో ఉన్న నిరుద్యోగ మహిళ యువత సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ ట్రైనర్ కొత్తూరు సరస్వతి, సిసి సాయి మల్లు, గ్రామైక్య సంఘాల అధ్యక్షురాలు, వివోఏలు, మమత, మాధవి, రాధిక, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం అమ్ముతున్న శ్రీనివాస వైన్ షాప్ సీజ్




**తొర్రూర్ డివిజన్** : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వైన్స్ లలో జోరుగా కల్తిమద్యం అమ్మకాలు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్నటువంటి శ్రీనివాస వైన్స్ లో మద్యం కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని డబ్బు దోచుకుంటున్నారనే సమాచారంతో ఎక్సైజ్ స్క్వాడ్ ఆఫీసర్స్ తనిఖీలు నిర్వహించగా కల్తీ మద్యం దొరకడంతో సీజ్ చేసిన ఎక్సైజ్ స్పెషల్ స్కాడ్ ఆఫీసర్లు. తొర్రూర్ లో ఉన్నటువంటి మిగతా వైన్ షాపులను కూడా ఇలాగే తనిఖీ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే బెల్టు షాపులను కూడా నియంత్రించాలని కోరుకుంటున్నారు.

## దేశంలో ఎక్కడ లేనివిదంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళాల సాధాకరతే లక్ష్యంగా పని చేస్తున్నది ముఖ్యమంత్రి గౌరవ కెసిఆర్

- యం పి పి ఈదురు రాజేశ్వరి పెద్దవంగర అన్నారు.





**తొర్రూర్ డివిజన్** :

- ఈరోజు చిట్యాల రైతు వేదికలో గౌరవ" శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ =బొ% శాఖ మంత్రి గారి నాయకత్వంలో సెర్ప్ సంస్థ మరియు శ్రీ నిధి సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.
- తరువాత మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు 3 బ్యాచ్లుగా 90 రోజులలో 150 మందికి శిక్షణ ఇస్తారని,శిక్షణ నైపుణ్యం కలిగిన మహిళలకు వరంగల్ లోని టెక్స్టైల్ పార్క్ లో గౌరవ మంత్రి గారు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు.
- ఈ శిక్షణ సమయంలో ఉచిత భోజనం సౌకర్యం కల్పిస్తురాని, శిక్షణ తరువాత 13వేల రూపాయలు కుట్టు మిషన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని తెలిపారు.
- ఈ శిక్షణ ద్వారా మహిళాలు యొక్క కుటుంబలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి గౌరవ మంత్రి గారు ప్రత్యేకమైన దృష్టి కనబరుస్తూన్నారని,ఈ శిక్షణ మహిళాలకు ఎంతగనో దోహదపడుతుందని అన్నారు.
- శ్రీనిధి ద్వారా ప్రతి మహిళా సభ్యురాలుకి 3లక్షలు రూపాయలు లోన్ బ్యాంకు ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. అంతేకాకుండా
- ప్రమాదవశత్తు మహిళా సభ్యురాలు చనిపోతే లోన్ డబ్బులు కూడా మాపి అవుతున్నాయి అన్నారు.
- తెలంగాణ రాష్ట్ర%శీ%లో తొలి మోడల్ ప్రాజెక్ట్ పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం ఎంపిక చేసినందుకు మండల మహిళాల తరుపున గౌరవ మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు %వీూా% తెలియచేసారు.
- ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి,%ూాణ% డాక్టర్ వెంకట్, %ణూవీ% నళిని,%ూావీ% నరేంద్ర కుమార్,జూనియర్ పంచాయతీ కార్యదర్శి %=%. రాజు, గ్రామ %దీ=ూ% పార్టీ అధ్యక్షులు కొల్లూరి రమేష్,మాజీ వార్డు సభ్యులు కొయ్యేడి యాకయ్య, పార్టీ ఉపాధ్యక్షులు మొగులగాని హరీష్, పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లపు పరమేష్,%జజ% లు %+%. సుధాకర్,%వీ%.సుధాకర్,%జూూ% లు రాయిపెల్లి మమత,తోట స్వాతి, గుంటుక రమ,యాసరపు వీరాస్వామి,ట్రైనర్ తగురి శ్రీలత, వార్డు సభ్యులు ఆవుల వసంత, యూత్ అధ్యక్షులు దేశెట్టి మహేష్, %దీ=ూ% నాయకులు కోతి రాజు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు...

## పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

సినిమా రంగం హాస్యనటుడు బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా తొర్రూర్ మండల కేంద్రంలోని అమ్మ హాస్పిటల్లోని పేషెంట్స్ కి పండ్లు పంచి వారి అభిమానాన్ని చాటుకున్నారు జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ మంచోద్ సత్యనారాయణ ఆదర్శంలో పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నుండి రామగిరి భాస్కరాచారి ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల బాగులో ప్రజలు భాగస్వామ్యం, బాధ్యత తీసుకోవాలి





- కేసీఆర్ గారి పాలనలో సర్కారు బడులలో సకల వసతుల కల్పన జరుగుతుంది
- ఈ ప్రభుత్వం చేసినన్ని ప్రజోపయోగ పథకాలు ఎక్కడా చేయడం లేదు
- పాలకుర్తి నియోజకవర్గం మాటేడు గ్రామంలో మన ఊరు -మన బడి కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్ డివిజన్ :

- ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తీసుకున్న మన ఊరు – మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు బాగు పడుతున్నాయని, ఈ బాగులో ప్రజలు, స్థానికులు భాగస్వాములు కావాలని బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అన్నారు.
- తెలంగాణ ప్రభుత్వం 7289 కోట్ల రూపాయలతో చేపట్టిన
- మన ఊరు – మన బడి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా నేడు పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన అధునాతన వసతులను మంత్రి నేడు ప్రారంభించారు.

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి మాటలు....**

- మన ఊరు మన బడి పథకాన్ని మహబూబాబాద్ జిల్లాలో మాటేడు నుంచి ప్రారంభం చేశాం.
- పాఠశాలను బాగు చేయడంలో కృషి చేసిన వారందరికీ అభినందనలు.
- విద్యార్థులకు, గ్రామస్తులకు శుభాకాంక్షలు.
- కేసిఆర్ గారు సీఎం కాక ముందు ఇక్కడికి వచ్చినప్పుడు నీళ్ళ కొట్లాట ఉండేది.
- ఈ ప్రభుత్వం చేసే పథకాలు ఎవరూ చేయలేదు.
- గతంలో వర్షాకాలంలో కూడా నాట్లు వేయకపోయేది. కానీ ఇపుడు యాసంగిలో కూడా నాట్లు వేస్తున్నాం.
- సీఎం కేసీఆర్ గారు పుష్కలంగా నీరు ఇస్తున్నారు. ఎకరానికి ఏటా 10వేల రూపాయల రైతు బంధు ఇస్తున్న మహానుభావులు సీఎం కేసిఆర్ గారు. ఆయన్ని మనం కాపాడుకోవాలి.
- కానీ ప్రైవేట్ స్కూల్స్ కంటే ప్రభుత్వ బడుల్లోనే మంచి బోధన, వసతులు ఉన్నాయి.
- డిజిటల్ తరగతులు ఏర్పాటు చేశాం.
- ప్రైవేట్ స్కూల్స్ కంటే ఈ స్కూల్ ను బాగు చేయడం నా లక్ష్యం.
- ఆరోజు లక్ష్మారెడ్డి గారు ఈ పాఠశాల బాగు కోసం పని చేశారు. ఆయన స్ఫూర్తితో మనం పని చేయాలి.
- బడిలో సాయంత్రం టూషన్ చెప్పాలి. ఇందుకు గ్రామస్తులు కొంత సాయం చేయాలి. బాధ్యత తీసుకోవాలి.
- రైతులకు నీళ్ళు, కరెంట్, పెట్టుబడి ఇచ్చాం. ప్రతి గింజ కొంటున్నాం. రైతు బాగు పడుతున్నాడు.
- పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి ఇస్తున్నాం.
- మహబూబాబాద్ లో 500 కోట్ల రూపాయలతో హాస్పిటల్, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నాం.
- కానీ మనం చేసినవి మరిచి, కొంతమంది కొత్తవి అడుగుతున్నాం.
- కొత్తవి అవసరమే కానీ ఒక్కసారే అన్ని కావు. దశల వారీగా అవుతాయి.
- కోటి రూపాయలతో ఈ మాటేడు గ్రామంలో రోడ్లు వేశాం.
- ఇంకా ఈ గ్రామాన్ని తీర్చి దిద్దుతాను.
- ఇక్కడ ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. కానీ పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉంది. కేంద్రం నుంచి అనుమతులు రావాలి.
- ఇక్కడి ఆలయానికి కాకతీయులు కట్టిన చరిత్ర ఉంది. దీనికి పూర్వ వైభవం తీసుకువద్దాము.
- సీఎం కేసీఆర్ గారు ప్రభుత్వ పాఠశాలలు బాగు చేస్తున్నారు.
- రెసిడెన్షియల్ స్కూల్లో ఒక్కో విద్యార్థిపై లక్షా 25వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.
- మన దగ్గర ఉన్నన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ ఎక్కడా లేవు.
- ఇన్ని మంచి పనులు చేస్తున్న
- సీఎం కేసిఆర్ గారిని మనం కాపాడుకోవాలి.
- మాజీ చైర్మన్ గాంధీ నాయక్
- అదనపు కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్ గారి మాటలు....
- మన ఊరు – మన బడి మంచి కార్యక్రమం.
- ఈ కార్యక్రమం వల్ల ప్రభుత్వ పాఠశాలలు బాగు పడుతున్నాయి.
- జిల్లాలో 316 పాఠశాలలు మంజూరు అయ్యాయి. 44 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి.
- ఈ స్కూల్లో 3 డిజిటల్ తరగతులు ఏర్పాటు చేశాం.
- ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మంచిగా బోధించి వారిని వృద్ధిలోకి తీసుకురావాలి.
- ప్రారంభోత్సవం అనంతరం పాఠశాల ఆధునీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఆటస్థలంలో మంత్రి వాలీబాల్ ఆట ఆడారు.
- కార్యక్రమం అనంతరం విద్యార్థినులతో కలిసి స్టేజ్ వద్దే మంత్రి భోజనం చేశారు.
- ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఆర్డీవో రమేష్, జిల్లా విద్యాధికారి రామారావు, జీసీసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్, జెడ్పీటీసీ శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన అంజయ్య, ఏఎంసి చైర్మన్ శ్రీమతి పసుమర్తి శాంత, స్థానిక సర్పంచ్ శ్రీమతి శోభ, ప్రధాన ఉపాధ్యాయులు వేణు మాధవ రెడ్డి, స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## ద్వాదశ జ్యోతిర్లింగ శివ పూజ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,గాజులరామారం లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానంలో నిర్వహించే ద్వాదశ జ్యోతిర్లింగ శివ పూజకు ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి నిఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.

## ఆ 45టీఎంసీలు మావే!

**హైదరాబాద్ :** పోలవరం డైవర్షన్ ద్వారా నాగార్జునసాగర్ ఎగువన వినియోగించుకోవాల్సిన 45 టీఎంసీల జలాలు తెలంగాణకే చెందుతాయని రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. ఈ మేరకు బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌లో కౌంటర్ అఫిడవిట్‌ను బుధవారం దాఖలు చేసింది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 90 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 246పై స్టే విధించాలని కోరుతూ బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌లో ఏపీ ప్రభుత్వం గత డిసెంబర్‌లో పిటిషన్ దాఖలు చేసింది.

## వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్ర ఆవిష్కరణ



**ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ శివగంగా కాలనీలోని శ్రీసదాశివేశ్వరాలయ 11వ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రంను ఆలయ అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈనెల 17వ తారికు నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో విఘ్నేశ్వర పూజ, ధ్వజారోహణం, అభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడునని మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శివగంగ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్, సెక్రెటరీ సుబ్బారావు, వెంకట్రాముడు,సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,బిక్షపతి రావు, పురుషోత్తం,సురేష్ గౌడ్,వెంకటేశ్వర్లు,శ్యామ్ సుందర్ రెడ్డి, విశ్వనాథ్, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివ మహాపడి పూజకు రావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కి ఆహ్వానం...




**కుత్బుల్లాపూర్ :** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని గాజులరామారం నల్లగుట్టపై గల శ్రీభ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు శంభీపూర్ లోని కార్యాలయంలో కలిశారు. ఈనెల 5వ తేదీన ఆలయ ప్రాంగణంలో జరిగే ద్వాదశ జ్యోతిర్లింగ శివ మహా పడిపూజకు రావాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దూదిమెట్ల సోమేశ్ యాదవ్, శివ స్వాములు ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, నాయకులు ఎత్తరి మారయ్య, కృష్ణా యాదవ్, శివ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూళ్లతో పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలలు...

- పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి...
- ప్రగతినగర్ లో మన ఊరు-మన బడిలో ఏర్పాటు చేసిన వసతులు ప్రారంభించిన మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కేపి వివేకానంద్...



**కుత్బుల్లాపూర్ :** ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని సమగ్రంగా మార్చే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఊరు-మన బడి'లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ.68 లక్షలతో అభివృద్ధి చేసిన కాంపౌండ్ వాల్స్, త్రాగు నీరు, విద్యుత్, వంట గది, టాయిలెట్స్, ఫర్నీచర్, గ్రీన్ చాక్ బోర్డ్స్ వంటి వసతులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ , ఎడుకేషనల్ కమిషనర్ దేవసేన , స్థానిక మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం డిజిటల్ తరగతిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లతో పోటీ పడే విధంగా, కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో ఉండే వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమమే మన ఊరు మన బడి అని అన్నారు. పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు విద్యార్థులకు సకల వసతులు కల్పిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు సులువుగా అర్థం అయ్యే విధంగా డిజిటల్ క్లాసులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యతోపాటు విద్యార్థులకు మంచి భోజనాన్ని అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని చెప్పారు. సామాన్య, మధ్యతరగతి పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్, డిఈఓ విజయ కుమారి, ఎంఈఓ ఆంజనేయులు, స్థానిక కమిషనర్ రామకృష్ణ రావు, స్థానిక డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ నర్సింలు మరియు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## పేదలు, కార్మిక, కూలీ వ్యతిరేక ప్రభుత్వం... ఈ బిజెపి ప్రభుత్వం

- ఉపాధి హామీకి నిధులు తగ్గించి పేదల పొట్ట గొడుతుంది
- బడ్జెట్ లో తెలంగాణకు కోత పెట్టీ మరోసారి తెలంగాణ వ్యతిరేకత చాటుకుంది
- పేదల వ్యతిరేక బీజేపీకి త్వరలోనే ప్రజలు సమాధి కడుతారు
- కేంద్ర బడ్జెట్ పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపాటు

తొర్రూర్ డివిజన్ :



- బిజెపి పార్టీ నడుపుతున్న కేంద్రంలోని ప్రభుత్వం అడుగడుగునా పేదలు, ఉపాధి కూలీలు, కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా వ్యవహరిస్తుందని.. పేదల పొట్టగొడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు మండిపడ్డారు.
- కేంద్ర ప్రభుత్వం ఈరోజు పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ వ్యతిరేక, పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్ గా ఉందని అభివర్ణించారు.
- కేంద్ర ప్రభుత్వం ఈసారి కూడా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులను కేటాయించకుండా, రాష్ట్రం చేసిన విజ్ఞప్తులను పట్టించుకోకుండా.. బడ్జెట్లో కోతలు విధించడం ద్వారా మరోసారి తన తెలంగాణ వ్యతిరేకతను బట్టబయలు చేసిందని తెలిపారు.
- ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రతో ప్రతి ఏటా నిధుల కేటాయింపుల్లో కోతలు పెడుతోందన్నారు.
- ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సంపన్నులకు పెద్ద పీట వేస్తూ... గ్రామీణ ప్రాంత కూలీలు, కార్మికుల పట్ల వివక్ష చూపుతోందన్నారు.
- ఉపాధి హామీ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి రావలసిన దాదాపు 800 కోట్ల రూపాయలను ఇవ్వకుండా రకరకాల కొర్రీలు వేస్తూ... తాజాగా ఉపాధి హామీ పథకం కింద ఏకంగా 30 వేల కోట్ల రూపాయలను తగ్గించడం గ్రామీణ వ్యతిరేక బిజెపి ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు
- పల్లెల్లోని ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా, ఆకలి చావులు, ఆత్మహత్యలు ఉండకూడదనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకానికి ఏటేటా నిధులు తగ్గిస్తూ నిరుగారుస్తోంది అన్నారు.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి కేవలం రూ.60వేల కోట్లను మాత్రమే కేటాయించిందన్నారు.
- 2022-23 గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీకి రూ.89వేల కోట్లు కేటాయించిన కేంద్రం ఈ ఆర్థిక సంవత్సరానికి 2023-24లో 30వేల కోట్ల రూపాయలకు పైగా కోత విధించడం దురదృష్టకరం అన్నారు.
- అదే విధంగా గ్రామీణ సడక్ యోజన పథకానికి మూడేళ్లుగా బడ్జెట్ లో 19వేల కోట్ల రూపాయలనే కేటాయిస్తూ.. ఒక్క రూపాయి పెంచకపోవడం బట్టి గ్రామీణ భారత వ్యతిరేఖ ప్రభుత్వంగా చరిత్రలో బిజెపి ప్రభుత్వం నిలిచిపోతుంది అని ఎద్దేవా చేశారు.
- పేదలు, కార్మికులు, కూలీల పొట్టగొట్టి, రైతు వ్యతిరేఖ, గ్రామాల అభివృద్ధి నిరోధక బడ్జెట్ ప్రవేశ పెడుతున్న ఈ బీజేపీ ప్రభుత్వానికి ప్రజలంతా కలిసి రానున్న ఎన్నికల్లో సమాధి కడతారని అన్నారు.

## రాష్ట్ర స్థాయి పవిత్ర పర్యాటక క్షేత్రంగా పర్వతగిరి శివాలయం

- ఘనంగా మహా శివరాత్రి పర్వదినం
- ఆలయ అభివృద్ధికి సహకరించి, ప్రత్యేకంగా అభినందించిన సీఎం కేసీఆర్ కు సదా రుణపడి ఉంటాం
- ఆలయ పునః ప్రతిష్టను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు
- రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్ డివిజన్ :



- కాకతీయుల కాలంలో నిర్మించి, 800 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న అద్భుత కళా విశిష్టత కలిగిన వరంగల్, పర్వతగిరి(మంత్రి స్వగ్రామం)లోని పర్వతాల శివాలయం పునః ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగిన నేపథ్యంలో దీనిని రాష్ట్ర స్థాయి పవిత్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు తెలిపారు.
- తెలంగాణ చరిత్రను, కళలను, విశిష్టతను భావి తరాలకు అందజేస్తూ, మన వారసత్వ సంపదను పరిరక్షించేందుకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచన మేరకు పర్వతగిరి శివాలయాన్ని ఇంకా గొప్పగా అభివృద్ధి చేసేందుకు వేగంగా పనులు నిర్వహించనున్నట్లు చెప్పారు.
- జనవరి 26,27,28 తేదీల్లో నిర్వహించిన పర్వతాల శివాలయం పునః ప్రతిష్ట పవిత్ర కార్యం విజయవంతం కావడం పట్ల ఇందుకు సహకరించిన వారందరికీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు పేరు పేరునా నేడు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పిలిచిన వెంటనే వచ్చిన అతిథులు, ముఖ్యులు, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.
- సమిష్టి కృషితో, భక్తి శ్రద్ధలతో చేసిన ఈ పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రత్యేకంగా అభినందించారని, ఇందుకు వారికి సదా రుణపడి ఉంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించి, ఆశీర్వదించిన సీఎం గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.
- రానున్న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మహిమాన్విత పర్వతాల శివాలయంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేయాలని, కన్నుల పండువగా శివరాత్రి మహోత్సవం జరపాలని, భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ఆలయ ధర్మకర్తలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులను ఆదేశించారు.
- ఈ కాన్ఫరెన్స్ లో ఆలయ ధర్మకర్త కల్లెడ రామ్మోహన్ రావు, ఆలయ బాధ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పిట్లం నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నిక.

కామారెడ్డి జిల్లా పిట్లం మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా వాసరి సావిత్రి రమేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది బిఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు ప్రయత్నించిన పదవి మాకు దక్కడం మాపై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాకు కల్పించడం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్యానల్ స్పీకర్ హనుమంత్ సిందేకు మరియు మా ఎన్నికలు కృషిచేసిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు అందరికీ మాయొక్క కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. మరియు మా పై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని వారు అన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com